# AP News: దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఖాయమే!

**రాయగడ డివిజన్ ఏర్పాటుకు చురుగ్గా ఏర్పాట్లు**

**రైల్వేబోర్డు వెబ్‌సైట్‌లో కొత్త జోన్ పేరు**




ఈనాడు-విశాఖపట్నం, న్యూస్‌టుడే-రాయగడ పట్టణం: విశాఖలో దక్షిణకోస్తా (సౌత్‌కోస్టు) జోన్, ఒడిశాలోని రాయగడ డివిజన్ల ఏర్పాటుకు చకచకా అడుగులు పడుతున్నాయి. ఈ రెండు అంశాలపై రైల్వేమంత్రిత్వ శాఖకు పంపిన సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లపై నిర్ణయం ఇప్పటికీ పెండింగులోనే ఉంది. ఏర్పాటుకు సమయం పడుతుందని రైల్వేమంత్రి గతంలో ప్రకటించారు. అయితే వీటి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి.

డీపీఆర్‌లో చెప్పినట్లు.. రైల్వేజోన్‌ను ఏర్పాటుచేసేందుకు విశాఖలో భవనాలు సిద్ధంగా ఉన్నాయి. ముందు పరిపాలన మొదలుపెట్టి ఆ తర్వాత కొత్త భవనాల్ని నిర్మించుకోవచ్చన్న అంశం కూడా చర్చల్లో ఉంది. ఈ జోన్ ఏర్పడాలంటే.. కొత్తగా వస్తున్న రాయగడ డివిజన్ కూడా ఏర్పడాలి. అక్కడ మౌలిక వసతులేమీ లేవు. పైగా ఒడిశా నుంచి రాజకీయ ఒత్తిళ్లు తీవ్రంగా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అటు రైల్వేబోర్డు, ఇటు తూర్పుకోస్తా రైల్వేజోన్ దృష్టంతా రాయగడలో ఏర్పాట్ల మీదే ఉన్నట్లు కనిపిస్తోంది. విజయనగరం నుంచి రాయగడ మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోని రాయపుర్ దాకా 3వ లైను పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం రాయగడలో రూ.40కోట్ల విలువైన పనులు జరుగుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడిస్తున్నాయి. డివిజన్ కేంద్ర కార్యాలయానికి భూకేటాయింపులు అయిపోయాయి. సర్వే పూర్తయింది. నిర్మాణాలు మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫారాల పెంపు, ఇతర భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి.



రాయగడలో సిద్ధమైన భవనాలు

### ఆ తర్వాతే పంపకాలు

దక్షిణ కోస్తా జోన్, రాయగడ డివిజన్ ఏర్పాట్లకు రూ.170 కోట్లు మంజూరయ్యాయి. అయితే గతేడాది బడ్జెట్‌లో రూ.3 కోట్లు, ఈ ఏడాది రూ.40లక్షలు ఇచ్చారు. ఇవన్నీ సిబ్బంది జీతభత్యాలు, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. దక్షిణకోస్తా జోన్ అవసరాలకు ప్రత్యేకాధికారిగా ఓఎస్డీని, రాయగడలో ఏర్పాట్ల కోసం నోడల్ అధికారిని నియమించారు. రాయగడలో కొత్త డివిజన్ ఏర్పాట్లు పూర్తవడానికి రెండేళ్లు పట్టొచ్చని రైల్వే వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆ తర్వాతే జోన్‌కు జనరల్ మేనేజర్‌ను, కొత్త డివిజన్‌కు డీఆర్ఎంను నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తర్వాత సిబ్బంది, రైల్వే ఆస్తులు, వనరుల పంపకాలు ఉంటాయని అంటున్నారు. దీన్నిబట్టి విశాఖకు జీఎం రావడానికి కనీసం రెండేళ్ల సమయం పట్టొచ్చని అంచనాలు వేస్తున్నారు. మరోవైపు వాల్తేరు రైల్వే డివిజన్ ఉండదని రైల్వే వర్గాల సమాచారం.

### ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ

రైల్వేస్టేషన్‌కు, యార్డుకు వచ్చి వెళ్లే రైళ్ల రాకపోకలకు సిగ్నళ్లు అందించే కీలక ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ (ఈఐ)ను రాయగడలో తీసుకొస్తున్నారు. అధునాతన పరికరాలు ఉంచేందుకు అవసరమైన భవనాలు సిద్ధమయ్యాయి.

### అదనపు ప్లాట్‌ఫాంలు

రాయగడలో కొత్త డివిజన్‌కు అనుకూలంగా రైళ్ల సంఖ్యను పెంచుకునేందుకు ప్లాట్‌ఫారాల సంఖ్యనూ పెంచుతున్నారు. ఇదివరకు మూడు ప్లాట్‌ఫాంలే ఉండగా, ఇప్పుడా సంఖ్యను 5కు పెంచుతున్నారు.

### ఆర్‌పీఎఫ్ కార్యాలయాలు

డివిజన్‌లో రైల్వే ఆస్తుల రక్షణ బాధ్యతల్ని చూసే ఆర్‌పీఎఫ్ వ్యవస్థ ఏర్పాటు కోసం రాయగడలో నిర్మాణాలు జరుగుతున్నాయి. డివిజన్ స్థాయి అధికారుల కార్యాలయాలకు సన్నాహాలు చేస్తున్నారు.

> **జీఎంల జాబితాలో పేరు**
>
> దేశంలో 16 రైల్వే జోన్లున్నాయి. వీటితో పాటు దక్షిణకోస్తా (సౌత్ కోస్ట్) పేరును రైల్వేబోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో జనరల్ మేనేజర్ల జాబితాలో చేర్చింది. దీన్నిబట్టి విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు ఖాయమని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలంటే కొత్త జోన్ ప్రస్తావన అవసరం. అందుకోసమే అధికారిక వెబ్‌సైట్‌లో పేరును పొందుపరిచినట్లు తెలుస్తోంది.

Tags : Andhrapradesh news | ఆంధ్రప్రదేశ్ న్యూస్ | AP news | ఏపీ న్యూస్ | Southcoast Railway | సౌత్‌కోస్ట్ రైల్వే | Odisha | ఒడిశా

జిల్లా వార్తలు | ఏ జిల్లా



Advertisement

దేవతార్చన

**ధర్మపురి**
దక్షిణాభిముఖంగా ప్రవహించే గోదావరి నదీతీరంలో వెలసిన ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ




ఈనాడు ఆదివారం

**ఎక్కువ మంది చదివినవి (Most Read)**

- మెహ్రీన్ పెళ్లి రద్దు.. సినిమాలే కారణమా..!
- AP News: దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఖాయమే!
- US: 99 శాతం కరోనా మరణాలు వారిలోనే..!
- China: చైనా ఆయుధాలకు బేరాల్లేవ్..!
- UP Elections: ఒవైసీ సవాలు స్వీకరించిన యోగి..!
- AP News: కొలువుల ఆశలపైనీళ్లు
- ‘పోలీసులు నాకు సెల్యూట్ చేయట్లేదు.. చర్యలు తీసుకోండి’
- Orange: కష్టపడ్డా కానీ సక్సెస్ రాలేదు
- కడుపుబ్బ నవ్వించిన సీఎం కేసీఆర్
- ఒకే ఒక్క మిథాలి

మరిన్ని

ప్రకటన



**Premium Apartments @Gachibowli**

Rajapushpa Eterna-A Masterpiece from the house of Rajapushpa at Financial Dist. Gachibowli

Rajapushpa Properties

Open



Advertisement

ప్రధానాంశాలు

- **AP News: దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఖాయమే!** విశాఖలో దక్షిణకోస్తా (సౌత్‌కోస్టు) జోన్, ఒడిశాలోని రాయగడ డివిజన్ల
- **AP News: కొలువుల ఆశలపైనీళ్లు** రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీ కోసం ఆశగా ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలింది.
- **డ్రోన్లు కూల్చగలం..** సరిహద్దుల్లో డ్రోన్ల దాడులు భారత్‌కు సవాల్‌గా మారాయి. జమ్మూలోని ఐఏఎఫ్ స్థావరంపై జూన్ 27న
- **AP News: ఒక్క చుక్కనూ వదులుకోం** కృష్ణా నదీ జలాలను కాపాడుకునే విషయంలో ముఖ్యమంత్రి
- **సీట్లు కేటాయించాక..అనుమతుల రద్దు** ప్రాథమిక విద్య డిప్లొమా (డీఈడీ)-2020 కౌన్సెలింగ్‌లో
- **15 నుంచి ఆన్‌లైన్ తరగతులు** ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు ఈనెల 15 నుంచి ఆన్‌లైన్ తరగతులను
- **నేటి నుంచి మాన్సాస్‌లో ఆడిట్** మాన్సాస్ (మహారాజా అలక్‌నారాయణ్ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్) ట్రస్టులో జమాబందీ
- **8 నుంచి పుంజుకోనున్న రుతుపవనాలు** నైరుతి రుతుపవనాలు ఈనెల 8 నుంచి తిరిగి చురుగ్గా మారే
- **విశాఖ ‘ఉక్కు’ ప్రైవేటీకరణకు కీలక అడుగులు** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించేలా కేంద్ర
- **తెలంగాణ ఇంధనశాఖ జీవోను రద్దు చేయండి** తెలంగాణలోని అన్ని జల విద్యుదుత్పత్తి కేంద్రాల్లో 100 శాతం
- **ట్రైబ్యునల్ నిబంధనలకు లోబడే విద్యుత్ ఉత్పత్తి** కృష్ణా ట్రైబ్యునల్ నిబంధనలకు లోబడే శ్రీశైలం ఎడమగట్టు జల
- **తగ్గిన కేసులు.. పెరిగిన మరణాలు** దేశంలో కొవిడ్ రోజువారీ కేసులు ఆదివారం ఇంకాస్త తగ్గాయి.. మరణాల సంఖ్య పెరిగింది. గత 24

Recommended Content by eenadu.net





© 1999 - 2021 Ushodaya Enterprises Pvt.Ltd,All rights reserved.
Powered By Margadarsi Computers
Contents of eenadu.net are copyright protected.Copy and/or reproduction and/or re-use of contents or any part thereof, without consent of UEPL is illegal.Such persons will be prosecuted.
This website follows the DNPA Code of Ethics.